APTEL/26/A4269

# అనంత సూర్య

www.ananthasurya.com తెలుగువార్త

ప్రచురణ : అనంతపురం / శ్రీ సత్యసాయి ఎడిటర్ : సి హరికృష్ణ బుధవారం 24, జూన్ 2026 సంపుటి: 01 సంచిక :27 పేజీలు : 04 వెల: 2-00/-

## పద్మశ్రీ గ్రహీతలకు ఘన స్వాగతం

- ఢిల్లీలో సినీ ప్రముఖులతో రామ్ మోహన్ నాయుడు భేటీ
- తెలుగు సినీ వారసత్వానికి దక్కిన గౌరవమన్న నేతలు
- పద్మశ్రీ పురస్కారాల వేడుకకు ముందు ఆత్మీయ సమావేశం

న్యూఢిల్లీ, జూన్ 23 : కేంద్ర మంత్రి రామ్ మోహన్ నాయుడు కింజరాపు ఢిల్లీలోని తన నివాసంలో



2వ పేజీలో



2లో

## రైతుల ప్రయోజనాల కోసం కేంద్రానికి ప్రతిపాదనలు

- వరి కొనుగోలు లక్ష్యం పెంచాలని ఉత్తమ్ విజ్ఞప్తి
- పామాయిల్ రైతులకు మేలు చేసే చర్యలు కోరిన తుమ్మల
- వ్యవసాయాభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక దృష్టి

హైదరాబాద్, జూన్ 23 : తెలంగాణ రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పలు కీలక ప్రతిపాదనలు

## రోడ్డు భద్రతా చర్యలపై ప్రత్యేక దృష్టి



- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

అనంతపురం,అనంత సూర్య జూన్ 23 : రోడ్డు భద్రతా చర్యలు చేపట్టడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా రోడ్డు భద్రతా సమావేశాన్ని జిల్లా ఎస్పీ పి.జగదీష్ తో కలిసి జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రత కోసం తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నగరంలో ట్రాఫిక్ ను దృష్టిలో పెట్టుకుని ఇప్పటికే గుర్తించిన 52 చోట్ల పెయిడ్ పార్కింగ్ ఏర్పాటుకు టెండర్లు పిలవడం జరగగా, పార్కింగ్ కోసం ప్రైవేట్ స్థలాలను

2లో

## దళితుల రక్షణలో ప్రభుత్వం విఫలమైంది: తలారి రంగయ్య

- ఎస్సీ సెల్ సమావేశంలో కూటమి ప్రభుత్వంపై విమర్శలు
- స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపు
- దళితుల హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందన్న నేతలు



కళ్యాణదుర్గం, జూన్ 23అనంత సూర్య న్యూస్: : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై దాడులు పెరిగాయని, వారికి రక్షణ కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ పార్లమెంట్ సభ్యుడు, కళ్యాణదుర్గం నియోజకవర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్త తలారి రంగయ్య ఆరోపించారు.కళ్యాణదుర్గంలోని వైఎస్సార్సీపీ కార్యాలయంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంబుగుంపుల తిప్పేస్వామి అధ్యక్షతన నిర్వహించిన ఎస్సీ సెల్ నాయకుల సమావేశంలో తలారి రంగయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న ఘటనలపై ఆందోళన వ్యక్తం చేశారు. వైఎస్సార్సీపీ ఎల్లప్పుడూ దళితుల పక్షాన నిలబడుతుందని,వారి హక్కుల పరిరక్షణ కోసం రాజీలేని

## ఒలింపిక్ స్ఫూర్తితో ముందుకు సాగాలి: సీఎం రేవంత్ రెడ్డి



2లో

- క్రీడాకారులకు అంతర్జాతీయ ఒలింపిక్ దినోత్సవ శుభాకాంక్షలు
- సమాన అవకాశాలతో క్రీడారంగం అభివృద్ధి చెందాలని పిలుపు
- కృషి, క్రమశిక్షణ విజయానికి మార్గమని సూచన

హైదరాబాద్, జూన్ 23 : ప్రపంచంలోనే అతిపెద్ద క్రీడా మహోత్సవమైన ఒలింపిక్స్‌కు ప్రతీకగా నిర్వహించే అంతర్జాతీయ ఒలింపిక్ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి క్రీడాకారులు, క్రీడాభిమానులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విడుదల చేసిన సందేశంలో ఒలింపిక్ దినోత్సవాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రపంచవ్యాప్తంగా క్రీడాకారుల మధ్య ఐక్యత,శాంతి, సౌభ్రాతృత్వ భావాలు మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. క్రీడలు దేశాలు, భాషలు, సంస్కృతుల మధ్య స్నేహపూర్వక వాతావరణాన్ని పెంపొందించే శక్తివంతమైన సాధనమని పేర్కొన్నారు.క్రీడా నైపుణ్యాలను ప్రోత్సహించడంతో పాటు లింగ, వయసు, సామర్థ్యాల పరంగా ఎలాంటి వివక్ష లేకుండా ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించే వాతావరణం ఏర్పడాలని ముఖ్యమంత్రి



2లో

## మహిళల ఆరోగ్యానికి యోగా గొప్ప వరం

- హార్మోనల్ యోగా థెరపీ వ్యవస్థాపకురాలితో మంత్రి అనిత భేటీ
- యోగ ఆంధ్ర-2026కు విచ్చేసిన దినాహ్ రోడ్రిగ్స్
- నివారణాత్మక ఆరోగ్య సంరక్షణపై దృష్టి

అమరావతి, జూన్ 23 : ప్రపంచవ్యాప్తంగా మహిళల ఆరోగ్య రంగంలో విశిష్ట సేవలందిస్తూ హార్మోనల్ యోగాథెరపీ వ్యవస్థాపకురాలిగా గుర్తింపు పొందిన దినాహ్ రోడ్రిగ్స్‌తో ,

## మంత్రివర్గంలో కీలక నిర్ణయాలు

- రూ.34 వేల కోట్ల పెట్టుబడులకు ఆమోదం
- 35 వేల ఉద్యోగాల కల్పనకు గ్రీన్ సిగ్నల్
- ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 62 ఏళ్లకు పెంపు
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

అమరావతి, జూన్ 23 : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం లభించింది. రాష్ట్ర అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి కల్పన, మౌలిక వసతుల అభివృద్ధికి సంబంధించిన దాదాపు 80కి పైగా అజెండా అంశాలను మంత్రివర్గం ఆమోదించింది. రాష్ట్రంలో భారీ పెట్టుబడులను ప్రోత్సహించే దిశగా రూ.34 వేల కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ఈ పెట్టుబడుల ద్వారా సుమారు 35 వేల మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభించనున్నట్లు ప్రభుత్వం అంచనా

2వ పేజీలో





## విశాఖ తీర కారిడార్‌కు వేగం

- సీఆర్జెడ్ పునర్వర్గీకరణ ప్రతిపాదన పరిశీలనలో
- భోగాపురం విమానాశ్రయానికి అనుసంధానంగా కారిడార్
- పర్యాటకం, మెట్రో ప్రాజెక్టులకు ఊతం

2వ పేజీలో



## ద్వారకా తిరుమలలో విద్యుత్ సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన

- ఎంపీ పురందేశ్వరి పాల్గొనిక
- మెరుగైన విద్యుత్ సరఫరాకు మరో ముందడుగు
- వ్యవసాయం, వాణిజ్య రంగాలకు ప్రయోజనం

2లో

ద్వారకా తిరుమల, జూన్ 23 : ద్వారకా తిరుమలలో 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ పురందేశ్వరి మాట్లాడుతూకొత్త విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణంతో ద్వారకా తిరుమల ప్రాంత ప్రజలకు మరింత నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందుబాటులోకి వస్తుందని తెలిపారు. పెరుగుతున్న విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాజెక్టును చేపట్టడం జరిగిందన్నారు. విద్యుత్ మౌలిక వసతుల బలోపేతంతో వ్యవసాయ రంగానికి గణనీయమైన



## జగన్ విభజన రాజకీయాలు చేస్తున్నారని మంత్రి నిమ్మల ఆరోపణ

2లో

- కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నమని విమర్శ
- కాపు రిజర్వేషన్ల అంశంపై వైసీపీపై మండిపాటు
- టీడీపీ-జనసేన ఐక్యతను ఎవరూ దెబ్బతీయలేరని వ్యాఖ్య





అమరావతి, జూన్ 23 : ఎన్నికల ఓటమి తర్వాత వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రంలో ప్రాంతాలు,

# మంత్రివర్గంలో కీలక నిర్ణయాలు

(మొదటి పేజీ తర్వాత)

వేస్తోంది. పారిశ్రామిక అభివృద్ధికి ఊతమిచ్చేలా ఈ నిర్ణయాలు దోహదపడనున్నాయి. ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన కీలక నిర్ణయం కూడా సమావేశంలో తీసుకున్నారు. ప్రస్తుతం 60 సంవత్సరాలుగా ఉన్న పదవీ విరమణ వయస్సును 62 సంవత్సరాలకు పెంచుతూ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీంతో వేలాది మంది ఉద్యోగులకు ప్రయోజనం చేకూరనుంది. రాజధాని ప్రాంతంతో పాటు వివిధ మౌలిక వసతుల అభివృద్ధికి కూడా ప్రాధాన్యం ఇచ్చారు. ఉండవల్లి ప్రాంతంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం రూ.426 కోట్ల నిధుల కేటాయింపుకు ఆమోదం లభించింది. రహదారులు, డ్రైనేజీలు, తాగునీరు, ఇతర ప్రజా సౌకర్యాల కల్పనకు ఈ నిధులను వినియోగించనున్నారు. న్యాయవ్యవస్థ బలోపేతం కోసం జ్యుడీషియల్ అకాడమీ అభివృద్ధికి రూ.130 కోట్ల కేటాయింపును మంత్రివర్గం ఆమోదించింది. న్యాయమూర్తులు, న్యాయ అధికారుల శిక్షణ, ఆధునిక సదుపాయాల కల్పన కోసం ఈ నిధులు ఉపయోగించబడనున్నాయి. రాష్ట్ర ఆర్థికాభివృద్ధి, ఉపాధి అవకాశాల పెంపు, పరిపాలనా సంస్కరణలు, మౌలిక వసతుల అభివృద్ధికి దోహదపడే అనేక కీలక అంశాలపై మంత్రివర్గం నిర్ణయాలు తీసుకున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఈ నిర్ణయాలు రాష్ట్ర అభివృద్ధికి కొత్త దిశను చూపుతాయని అధికార వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# రైతుల ప్రయోజనాల కోసం కేంద్రానికి ప్రతిపాదనలు

(మొదటి పేజీ తర్వాత)

పంపింది. వరి కొనుగోళ్లు, పామాయిల్ సాగు, ఎరువుల సరఫరా తదితర అంశాలపై కేంద్ర మంత్రులకు రాష్ట్ర మంత్రులు లేఖలు రాశారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి లేఖ రాస్తూ రబీ 2025-26 సీజన్‌కు సంబంధించిన వరి కొనుగోలు లక్ష్యాన్ని 35 లక్షల టన్నుల నుంచి 54.50 లక్షల టన్నులకు పెంచాలని కోరారు. రాష్ట్రంలో పెరిగిన ధాన్య ఉత్పత్తిని దృష్టిలో ఉంచుకుని కేంద్రం సానుకూల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కేంద్ర పూలింగ్‌కు సంబంధించిన కస్టమ్ మిల్డ్ రైస్ (సీఎంఆర్) సరఫరా గడువులను 60 నుంచి 120 రోజుల వరకు పొడిగించాలని కోరారు. రైతులు, రైస్ మిల్లర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని లేఖలో పేర్కొన్నారు. మరోవైపు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పామాయిల్ రైతుల ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వానికి పలు సూచనలు చేశారు. దేశీయ పామాయిల్ ఉత్పత్తికి ప్రోత్సాహం లభించేలా క్రూడ్ పామాయిల్ దిగుమతులపై సుంకాన్ని 44 శాతానికి పెంచాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణను దేశంలోనే ప్రధాన పామాయిల్ ఉత్పత్తి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు 10 లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. పామాయిల్ రైతులకు కనీస మద్దతు ధర ప్రకారం కొనుగోలు హామీ కొనసాగించాలని కేంద్రాన్ని కోరారు. రైతులకు యూరియా ఎరువుల సరఫరా సకాలంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని, వ్యవసాయాభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు సహకరించాలని తుమ్మల విజ్ఞప్తి చేశారు. కొత్తగూడెం గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటుకు సంబంధించిన అంశాన్ని కూడా కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర రైతుల ఆదాయం పెంపు, వ్యవసాయ రంగ బలోపేతం, ప్రత్యామ్నాయ పంటల ప్రోత్సాహం లక్ష్యంగా ఈ ప్రతిపాదనలు చేసినట్లు ప్రభుత్వం పేర్కొంది. రైతులకు మరింత మేలు జరిగేలా కేంద్రం సానుకూల నిర్ణయాలు తీసుకుంటుందని రాష్ట్ర ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది.

# ఒలింపిక్ స్ఫూర్తితో ముందుకు సాగాలి: సీఎం రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తర్వాత)

పిలుపునిచ్చారు. క్రీడారంగంలో భాగస్వామ్యం అందరికీ అందుబాటులో ఉండేలా సమాజం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కృషి, పట్టుదల, క్రమశిక్షణ, ఐక్యత, శాంతికి ఒలింపిక్స్ ప్రతీకగా నిలుస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. క్రీడాకారులు తమ లక్ష్యాల సాధన కోసం నిరంతరం శ్రమిస్తూ ముందుకు సాగాలని సూచించారు. అలుపెరగని ప్రయత్నం, అంకితభావమే విజయానికి పునాది అని పేర్కొన్న ముఖ్యమంత్రి, క్రీడారంగంలో ఎదురయ్యే ప్రతి సవాలును ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో అధిగమించాలని యువ క్రీడాకారులకు సూచించారు. అంతర్జాతీయ ఒలింపిక్ దినోత్సవం క్రీడాకారుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపడంతో పాటు ఉన్నత లక్ష్యాల సాధనకు ప్రేరణగా నిలవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. రాష్ట్రంలోని యువత క్రీడల్లో రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణకు మరింత గుర్తింపు తీసుకురావాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు

# ద్వారకా తిరుమలలో విద్యుత్ సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన

(మొదటి పేజీ తర్వాత)

ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందడం ద్వారా సాగు కార్యకలాపాలు మరింత సులభతరం అవుతాయని చెప్పారు. అలాగే వాణిజ్య, వ్యాపార రంగాల అభివృద్ధికి కూడా ఈ సబ్‌స్టేషన్ ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యుత్ అంతరాయాలు తగ్గడంతో చిన్న, మధ్య తరహా వ్యాపార కార్యకలాపాలకు ప్రోత్సాహం లభిస్తుందని పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల అభివృద్ధి చేపడుతున్నామని, విద్యుత్ రంగ బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పురందేశ్వరి అన్నారు. ఈ సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తయిన తర్వాత ప్రాంతీయ అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తయిన అనంతరం ద్వారకా తిరుమలతో పాటు పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా వ్యవస్థ మరింత మెరుగుపడనుందని అధికారులు తెలిపారు. స్థానిక ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనాలు అందేలా పనులను వేగంగా పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు..



# మహిళల ఆరోగ్యానికి యోగా గొప్ప వరం

(మొదటి పేజీ తర్వాత)

రాష్ట్ర మంత్రి అనిత భేటీ అయ్యారు. 99 ఏళ్ల వయస్సులోనూ ఆరోగ్యకర జీవన విధానానికి ప్రతీకగా నిలుస్తున్న ఆమెను కలుసుకోవడం ఆనందంగా ఉందని మంత్రి పేర్కొన్నారు. యోగ ఆంధ్ర--2026 కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిన దినాహ్ రోడ్రిగ్స్ మహిళల ఆరోగ్యం, ఆరోగ్యవంతమైన వృద్ధాప్యం, నివారణాత్మక ఆరోగ్య సంరక్షణ రంగాల్లో చేసిన కృషి విశేషమని మంత్రి కొనియాడారు. ఆమె సేవలు ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మహిళలకు స్ఫూర్తిగా నిలిచాయని అన్నారు. మహిళల శారీరక, మానసిక ఆరోగ్య పరిరక్షణలో యోగా కీలక పాత్ర పోషిస్తోందని ఈ సందర్భంగా మంత్రి అనిత పేర్కొన్నారు. ముఖ్యంగా హార్మోన్ల అసమతుల్యతతో వచ్చే సమస్యల నివారణకు యోగా ఎంతో ఉపయోగపడుతుందని నిపుణులు సూచిస్తున్నారని తెలిపారు. సమగ్ర ఆరోగ్య విధానాలు మహిళల సాధికారతకు బలమైన పునాదిగా నిలుస్తాయని మంత్రి అన్నారు. ఆరోగ్యవంతమైన మహిళలు కుటుంబంతో పాటు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. అందుకే మహిళల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు వెల్లడించారు. నివారణాత్మక ఆరోగ్య సంరక్షణ, చికిత్సా యోగా, వెల్‌నెస్ రంగాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించేందుకు యోగా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించే దిశగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. యోగ ఆంధ్ర--2026 వంటి కార్యక్రమాలు ఆరోగ్యకర జీవన విధానాలపై ప్రజల్లో అవగాహన పెంచడంతో పాటు యోగా ప్రాముఖ్యతను మరింత విస్తృతంగా చాటుతున్నాయని మంత్రి అనిత పేర్కొన్నారు. మహిళల ఆరోగ్య సాధికారతకు యోగా ఉద్యమం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

# విశాఖ తీర కారిడార్‌కు వేగం

(మొదటి పేజీతర్వాత)

విశాఖపట్నం, జూన్ 23 : విశాఖపట్నం తీర ప్రాంత అభివృద్ధికి కీలకంగా భావిస్తున్న కోస్టల్ కారిడార్ ప్రణాళికలు వేగం పుంజుకుంటున్నాయి. మధురవాడ నుంచి భీమునిపట్నం మధ్య ఉన్న సుమారు 499 హెక్టార్ల తీర ప్రాంత భూమిని సీఆర్జెడ్--3 బీ నుంచి సీఆర్జెడ్--2 కేటగిరీగా పునర్వర్గీకరించేందుకు ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయి. ఈ పునర్వర్గీకరణకు ఆమోదం లభిస్తే విశాఖపట్నం నగరాన్ని భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంతో అనుసంధానించే ప్రతిష్ఠాత్మక తీర కారిడార్ నిర్మాణానికి మార్గం సుగమం కానుంది. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందిస్తున్న ఈ ప్రాజెక్టు ప్రాంతీయ అభివృద్ధికి దోహదపడుతుందని అధికారులు భావిస్తున్నారు. విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ మాస్టర్ ప్లాన్‌లో ప్రతిపాదించిన పలు కీలక ప్రాజెక్టులకు కూడా ఈ నిర్ణయం ఉపయోగపడే అవకాశముంది. ముఖ్యంగా పర్యాటక రంగ విస్తరణ, ఆధునిక మౌలిక సదుపాయాల కల్పన, కొత్త పెట్టుబడుల ఆకర్షణకు ఇది ఊతమివ్వనుందని నిపుణులు పేర్కొంటున్నారు. అదేవిధంగా భవిష్యత్‌లో ప్రతిపాదిత మెట్రో రైలు ప్రాజెక్టు విస్తరణకు కూడా ఈ పునర్వర్గీకరణ సహకరించే అవకాశం ఉందని భావిస్తున్నారు. నగర విస్తరణతో పాటు రవాణా సదుపాయాలను మరింత బలోపేతం చేయడానికి ఈ ప్రణాళికలు ఉపయోగపడనున్నాయి. భోగాపురం విమానాశ్రయం నిర్మాణం పూర్తయ్యే సమయానికి తీర కారిడార్ అందుబాటులోకి వస్తే ప్రయాణికులకు మెరుగైన అనుసంధానం కల్పించడంతో పాటు ప్రాంతీయ ఆర్థిక కార్యకలాపాలకు ఊతమివ్వనుంది. రియల్ ఎస్టేట్, పర్యాటక, సేవారంగాల్లో కూడా కొత్త అవకాశాలు ఏర్పడే అవకాశం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం విశాఖను అంతర్జాతీయ స్థాయి ఆర్థిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో పలు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్తోంది. కోస్టల్ కారిడార్ ప్రతిపాదన కూడా ఆ దిశగా కీలక అడుగుగా భావిస్తున్నారు.

# రోడ్డు భద్రతా చర్యలపై ప్రత్యేక దృష్టి

(మొదటి పేజీ తర్వాత)

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నగరంలో ట్రాఫిక్ ను దృష్టిలో పెట్టుకుని ఇప్పటికే గుర్తించిన 52 చోట్ల పెయిడ్ పార్కింగ్ ఏర్పాటుకు టెండర్లు పిలవడం జరగగా, పార్కింగ్ కోసం ప్రైవేట్ స్థలాలను గుర్తించాలన్నారు. మార్కింగ్ ఇచ్చిన పార్కింగ్ ప్రాంతాల్లోనే వాహనాలను పార్కింగ్ చేయాలన్నారు. నగరంలో ఖాళీ స్థలాలలో చెత్తకుప్పలు కనిపించడానికి వీలులేదన్నారు. పీఎం రహత్ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, పీఎం రహత్ కింద ప్రైవేట్ నెట్వర్క్ ఆసుపత్రుల్లో రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితుల నుంచి ఎటువంటి డబ్బులు వసూలు చేయరాదన్నారు. డీఎంహెచ్ఓ, ఎన్టీఆర్ వైద్య సేవ కోఆర్డినేటర్ సమన్వయం చేసుకుని పీఎం రహత్ ను ప్రైవేట్ హాస్పిటల్స్ లో అమలు చేసేలా చూడాలన్నారు. సుప్రీంకోర్టు కమిటీ ఇచ్చిన ఆదేశాల మేరకు హైవే ఆక్రమణలను తొలగించాలని, పెట్రోలింగ్ చేయాలని, మూడు నెలల్లోపు దీనిని అమలు చేయాలన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రాప్తాడు వద్ద జాతీయ రహదారిపై ప్రమాదాలు జరుగుతున్నాయని, తాజాగా ఇద్దరు చనిపోయారని, అక్కడ జాతీయ రహదారిపై సర్కిల్ క్రాసింగ్ లో ఫ్లాగర్స్ ఏర్పాటు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిటిసి వీర్రాజు, ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, పిడి నేషనల్ హైవే తరుణ్, నగరపాలక సంస్థ కమిషనర్ జస్వంత్ రావు, జిజిహెచ్ సూపరింటెండెంట్ మల్లేశ్వరి, ఆర్.అండ్.బి ఈఈ రాజగోపాల్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఏపీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీకాంత్, ట్రాఫిక్ సిఐ వెంకటేష్ నాయక్, డిసిహెచ్ఎస్ డా.డేవిడ్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ వసంతలత, ఐరాడ్ జిల్లా మేనేజర్ నాయక్, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పద్మశ్రీ గ్రహీతలకు ఘన స్వాగతం

(మొదటి పేజీ తర్వాత)

ప్రముఖ సినీ నటులు రాజేంద్ర ప్రసాద్, మురళీ మోహన్లను ఆత్మీయంగా ఆహ్వానించారు. పద్మశ్రీ పురస్కారాలను స్వీకరించేందుకు ఢిల్లీకి వచ్చిన సందర్భంగా ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్తో పాటు తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ విభాగానికి చెందిన పలువురు నేతలు కూడా పాల్గొన్నారు. తెలుగు సినీ రంగానికి, తెలుగు సంస్కృతికి విశిష్ట సేవలు అందించిన సినీ ప్రముఖులకు దేశ అత్యున్నత పౌర పురస్కారాల్లో ఒకటైన పద్మశ్రీ లభించడం గర్వకారణమని వారు పేర్కొన్నారు. రాజేంద్ర ప్రసాద్, మురళీ మోహన్ దశాబ్దాలుగా తెలుగు చిత్ర పరిశ్రమలో విశేష సేవలు అందించారని, వారి కృషికి కేంద్ర ప్రభుత్వం గుర్తింపునివ్వడం ఆనందదాయకమని నాయకులు అభిప్రాయపడ్డారు. తెలుగు కళా వైభవాన్ని జాతీయ స్థాయిలో చాటిచెప్పిన వారిగా వారిని కొనియాడారు. పద్మశ్రీ పురస్కారాలు వ్యక్తిగత గౌరవమే కాకుండా తెలుగు సినీ పరిశ్రమకు దక్కిన గౌరవంగా భావిస్తున్నామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తెలుగు సంస్కృతి, కళారంగ అభివృద్ధికి వారి సేవలు స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ సమావేశంలో సినీ రంగానికి సంబంధించిన పలు అంశాలపై కూడా చర్చ జరిగినట్లు సమాచారం. తెలుగు సినిమా ప్రపంచవ్యాప్తంగా మరింత గుర్తింపు పొందుతున్న తరుణంలో సీనియర్ కళాకారులకు లభించిన ఈ గౌరవం కొత్త తరాలకు ప్రేరణగా నిలుస్తుందని నాయకులు అభిప్రాయపడ్డారు. పద్మశ్రీ పురస్కారాల స్వీకరణకు ముందు జరిగిన ఈ ఆత్మీయ సమావేశం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తెలుగు సంస్కృతి, కళారంగ వారసత్వాన్ని మరింతగా ముందుకు తీసుకెళ్లేందుకు అందరూ కలిసి కృషి చేయాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు..

# జగన్ విభజన రాజకీయాలు చేస్తున్నారు: మంత్రి నిమ్మల ఆరోపణ

(మొదటి పేజీ తర్వాత)

కులాలు, మతాల మధ్య విభేదాలు సృష్టించే రాజకీయాలకు పాల్పడుతున్నారని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆరోపించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ ఆయన వైసీపీ నాయకత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. వైసీపీలోని కొందరు కాపు నాయకులను రెచ్చగొట్టి రాజకీయంగా ఇబ్బందుల్లోకి నెట్టే ప్రయత్నం జరుగుతోందని మంత్రి ఆరోపించారు. కొందరు నాయకులతో వివాదాస్పద చర్యలు చేయించి, అనంతరం వారిని రాజకీయంగా ఒంటరిని చేసే వ్యూహాన్ని వైసీపీ నాయకత్వం అమలు చేస్తోందని అన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు సాగుతున్నాయని పేర్కొన్న మంత్రి, టీడీపీ మాత్రం సమాజంలోని అన్ని వర్గాలకు నాయకత్వ అవకాశాలు కల్పిస్తూ బలమైన నాయకులను తయారు చేస్తోందన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం వ్యవహారాలను ప్రస్తావిస్తూ, గత ఎన్నికల్లో ప్రజలు వైసీపీకి ఇచ్చిన తీర్పు వెనుక అనేక కారణాలు ఉన్నాయని పేర్కొన్నారు. మతాల మధ్య విభేదాలు సృష్టించే ప్రయత్నాలను ప్రజలు విశ్వసించలేదని అన్నారు. టీటీడీ పాలక మండలి నియామకాల అంశంపై కూడా మంత్రి స్పందించారు. గతంలో టీడీపీ వివిధ వర్గాలకు చెందిన ప్రముఖులకు అవకాశాలు కల్పించిందని, వైసీపీ మాత్రం పరిమిత వర్గాలకే ప్రాధాన్యత ఇచ్చిందని విమర్శించారు. కాపు రిజర్వేషన్ల అంశాన్ని ప్రస్తావిస్తూ, కాపు వర్గానికి ప్రత్యేక అవకాశాలు కల్పించేందుకు టీడీపీ ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. గతంలో అమలు చేసిన ఐదు శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిందని ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం టీడీపీ--జనసేన కూటమి సమన్వయంతో పనిచేస్తోందని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నాయకత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని తెలిపారు. కూటమి ఐక్యతను దెబ్బతీయాలనే ప్రయత్నాలు ఫలించవని స్పష్టం చేశారు..
..

# దళితుల రక్షణలో ప్రభుత్వం విఫలమైంది: తలారి రంగయ్య

పోరాటం కొనసాగిస్తుందని ఆయన పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను లక్ష్యంగా పెట్టుకుని పార్టీ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై అప్రమత్తంగా ఉండి పార్టీ ప్రయోజనాలను కాపాడాలని సూచించారు. వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి మాట్లాడుతూ 2029 అసెంబ్లీ ఎన్నికల్లో కళ్యాణదుర్గం నియోజకవర్గం నుంచి తలారి రంగయ్యే పార్టీ అభ్యర్థిగా ఉంటారని పేర్కొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు విభేదాలను పక్కనపెట్టి ఐక్యంగా పనిచేయాలని కోరారు. ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్ మాట్లాడుతూ గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో దళితులకు లభించిన గౌరవం

# మనం చేసిన అభివృద్ధిని ప్రతి ఇంటికీ వెళ్లి వివరిద్దాం

- రెండేళ్ల పాలనపై ఇంటింటా ప్రచారం మీద రాప్తాడు నేతల సమావేశం
- ఓటర్ వెరిఫికేషన్ కోసం ప్రతి ఇంటికి వెళ్లాలని నిర్ణయం
- ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు కార్యచరణ సిద్ధం



అనంతపురం అనంత సూర్య జూన్. 23: రెండేళ్లలో మనం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ఇంటింటికీ వెళ్లి వివరించాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత నియోజకవర్గ టీడీపీ శ్రేణులకు సూచించారు. ఎమ్మెల్యే సునీత ఆదేశాల మేరకు పార్టీ నేతలు రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలన – ఇంటింటి ప్రచారం, ఓటర్ వెరిఫికేషన్ కు సంబంధించి సమావేశం నిర్వహించారు. అనంతపురం నగరంలోని పరిటాల క్యాంప్ కార్యాలయంలో పార్టీ పరిశీలకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జిలు, ప్రధాన కార్యదర్శులు, ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఇందులో ముఖ్యంగా కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా పార్టీ శ్రేణులంతా మరోసారి ప్రజలకు వద్దకు వెళ్లాలని అధిష్టానం ఆదేశించిందని ముఖ్య నేతలన్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ఆర్థిక ప్రగతి నివేదికలను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. ఈ నెల 25 నుంచి ఆగస్టు 10 వరకు 45 రోజులపాటు ఇంటింటికీ వెళ్లాలని.. ఈ ప్రచారంలో ప్రతి ఒక్కరూ పాల్గొంటారన్నారు. దీంతో పాటు ఎస్ఐఆర్ ప్రక్రియ జరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఇంటికీ వెళ్లి అవగాహన కల్పించాలని పార్టీ సూచించిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా, తప్పులను సరిదిద్దేందుకు, బోగస్ ఓట్ల తొలగింపు కోసం ఇంటింటి ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు ఈ ప్రచార కార్యక్రమంపై మండలాల వారిగా ఒక ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకుంటున్నట్లు నేతలు తెలిపారు...

# హత్యాయత్నం కేసులో ఐదుగుర□ నిందితుల అరెస్ట్

**– 36 మందికి రూ.19.98 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

**– ముఖ్యమంత్రి చంద్రబాబు మానవతా దృక్పథానికి కృతజ్ఞతలు: ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి**



పులివెందుల అనంత సూర్య న్యూస్: : కష్టకాలంలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ఒక సంజీవనిలా పనిచేస్తోందని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి అన్నారు. పులివెందుల పట్టణంలోని తన నివాసంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గానికి చెందిన 36 మంది నిరుపేద, మధ్యతరగతి లబ్ధిదారులకు వైద్య చికిత్సల నిమిత్తం మంజూరైన రూ.19.98 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక సవాళ్లు ఎదురైనా పేదల సంక్షేమం విషయంలో ఎలాంటి రాజీ పడకుండా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మానవతా దృక్పథంతో సహాయ కార్యక్రమాలను కొనసాగించడం అభినందనీయమన్నారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా అందుతున్న ఆర్థిక సాయం ఎంతో ఉపశమనం కలిగిస్తోందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత పులివెందుల నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ముఖ్యమంత్రి సహాయనిధి అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అండగా నిలుస్తూ భరోసా కల్పిస్తోందన్నారు. పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి పులివెందుల నియోజకవర్గ ప్రజల తరఫున ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు మరియు పలువురు నాయకులు పాల్గొన్నారు. ఆపదలో అండగా సీఎం సహాయనిధి.. 36 మందికి రూ.19.98 లక్షల చెక్కులు పేదల వైద్య ఖర్చులకు ప్రభుత్వం భరోసా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ పులివెందులలో సీఎంఆర్ఎఫ్ సాయం లబ్ధిదారులకు ఎమ్మెల్సీ చేతుల మీదుగా చెక్కులు కష్టకాలంలో ప్రభుత్వ చేయూత 36 కుటుంబాలకు రూ.19.98 లక్షల ఆర్థిక సాయం చేశారు.

# పది విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు ప్రదానం




ఓడిసి, జూన్ 23 అనంత సూర్య : ఓడిసి మండలంలోని మిట్టపల్లి ప్రాథమిక పాఠశాలలో2025-26 విద్యా సంవత్సరంలో మిట్టపల్లి పాఠశాలలో మంచి మార్కులు సాధించిన మొదటి ముగ్గురు విద్యార్థులకు మాజీ రిటైర్డ్ ప్రధాన ఉపాధ్యాయులు టి సత్యనారాయణ మంగళవారం పారితోషకం అందజేశారు. పి సత్యనారాయణ మిట్టపల్లి పాఠశాలలో 1986 87 విద్యా సంవత్సరంలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేశారు. మొదటి బహుమతిగా వి మానస రూ 5000. రెండవ బహుమతిగా ఎం అనుష్క. ఎస్ సాహిత్య లకు చెరి రూ. 2500 ఆరితోషకం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య యొక్క ముఖ్య ఉద్దేశం సమాజానికి తోడ్పడడమే అన్నారు ఈ పాఠశాలకు ప్రతి ఏడాది ఇలాగే ఇలాగే పదవ తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు పారితోషకం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా 1988-89 ఓల్డ్ స్టూడెంట్స్ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దానమయ్య నాగరాజు రావ్, మధుసూదన్ రెడ్డి, సుధాకర, గంగాద్రి ,భాస్కర్ రెడ్డి తిప్పన్న, రఫూఫ్, షర్ఫోద్దీన్ బాల్ రెడ్డి, నరసింహులు, బైక్ రెడ్డి, వెంకటరమణ, చంద్రశేఖర్, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# వైఎస్ జగన్ క్యాంపు కార్యాలయానికి పోటెత్తిన జనసందోహం



**– ప్రజలతో కిక్కిరిసిన కార్యాలయం వినతులు స్వీకరించిన జగన్**

పులివెందుల అనంత సూర్య న్యూస్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి క్యాంపు కార్యాలయం సోమవారం జనాలతో కిక్కిరిసిపోయింది. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో కార్యాలయానికి చేరుకుని జగన్‌ను కలుసుకున్నారు. తమ సమస్యలు, వినతులను జగన్ దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రజలు ఆసక్తి చూపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పార్టీ పరిస్థితులు, స్థానిక రాజకీయ పరిణామాలపై చర్చించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ప్రజలు, కార్యకర్తలతో కార్యాలయం సందడిగా మారగా, వారిని కలుసుకున్న జగన్ పలు అంశాలపై ఆరా తీసినట్లు సమాచారం. ఉదయం నుంచే కార్యాలయం వద్ద రద్దీ నెలకొనగా, ప్రజల రాకతో ప్రాంగణం కళకళలాడింది. పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొన్నట్లు గమనించబడింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో వైఎస్ జగన్ క్యాంపు కార్యాలయం జనసందోహంగా మారి సందడిగా కనిపించింది.

# రైతన్న గడపకు ప్రభుత్వ పథకాలు వ్యవసాయాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం: మారెడ్డి జోగిరెడ్డి

**– రైతన్న మీకోసం – ఇంటింటి ప్రచార కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ**



సింహాద్రిపురం అనంత సూర్య న్యూస్:: రైతు సంక్షేమం, వ్యవసాయాభివృద్ధే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి పేర్కొన్నారు. సింహాద్రిపురం మండలంలోని కసనూరు గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న “రైతన్న మీకోసం -- ఇంటింటి ప్రచార కార్యక్రమం” పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జోగిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వ్యవసాయ, సంక్షేమ పథకాలపై ప్రతి రైతుకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. అర్హులైన ప్రతి రైతుకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు గ్రామ స్థాయిలో ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహిస్తారని చెప్పారు. రైతు కుటుంబాల అభ్యున్నతి, వ్యవసాయ రంగ అభివృద్ధి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్న ఆయన, ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, అవకాశాలు, సంక్షేమ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకుని మరింత అభివృద్ధి సాధించాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ పథకాలపై అవగాహన కల్పిస్తూ రైతుల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పులివెందుల టీడీపీ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ వర్ధన్ రెడ్డి, వ్యవసాయ శాఖ ఏడీ కె. రామ్మోహన్ రెడ్డి, ఏఓ ఏ. రామాంజుల రెడ్డి, ఏఈఓ ఏ. అభిలాష్ రెడ్డి, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ ఎస్. దీపిక, ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది లక్ష్మీదేవి, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పోలీస్ రక్షక్ పాఠశాల విద్యార్థులకు విద్యా, క్రీడా సామగ్రి పంపిణీ



అనంతపురం, జూన్ 24 (అనంత సూర్య న్యూస్): అనంతపురం పోలీస్ రక్షక్ ప్రైమరీ స్కూలు విద్యార్థులకు విద్యాభ్యాసం, ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు తోడ్పడే పలు ఉపకరణాలను డిస్కవర్ అనంతపురం మరియు ఏజీఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ జగదీష్ సమక్షంలో మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చెక్ రూల్డ్ నోట్‌బుక్స్, బర్డ్ హౌస్‌లు, కంప్యూటర్ డెస్క్‌లు, కుర్చీలు, ప్లే బాల్స్, ట్విస్టర్ గేమ్ మ్యాట్, బాల్ మేజ్ బోర్డ్, బ్యాలెన్సింగ్ వుడ్ బోర్డ్ తదితర సామగ్రిని పంపిణీ చేశారు. పిచ్చుకల సంరక్షణ, వాటి సంతతి పెంపుదలకు తోడ్పడేలా చెక్కతో తయారు చేసిన పక్షి గృహాలను కూడా విద్యార్థులకు అందించారు. డిస్కవర్ అనంతపురం ప్రతినిధి అనిల్ కుమార్, ఏజీఎస్ ఫౌండేషన్‌కు చెందిన ఏ.జీ. ప్రమీలమ్మల సహకారంతో ఈ సామగ్రిని పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జగదీష్ విద్యార్థులతో కాసేపు ముచ్చటించి వారి విద్యాభ్యాసం గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఈ ఉపకరణాలు విద్యార్థుల ఆరోగ్య వికాసం, మానసిక అభివృద్ధి, విద్యా పురోగతికి ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్న ఎస్పీ, సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి సహకరించిన డిస్కవర్ అనంతపురం అనిల్ కుమార్, ఏజీ ప్రమీలమ్మలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం. నాగభూషణం, ఏఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వర రెడ్డి, ఆర్ఐ (అడ్మిన్) పవన్ కుమార్, పాఠశాల అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబానికి సాయం



అనంతపురం, జూన్ 23 అనంత సూర్య : నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్పర్సన్ డాక్టర్ ఎస్.నిర్మలమురళి ఆధ్వర్యంలో పేద కుటుంబానికి రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులను అందించారు. ట్రస్ట్ సభ్యులు కల్లమడి రవీంద్రనాథ్, రమాదేవిల మనవరాలు చిరంజీవి రేయ పుట్టిందని ఆనందంతో నగర శివారులో ఉన్న 14 సంవత్సరాల బాలికకు శారీరకంగా మానసికంగా ఆరోగ్య పరిస్థితి బాగోలేదు.. వీరి పరిస్థితిని గమనించి... మంగళవారం వారి కుటుంబానికి 42 రకాల నిత్యవసర వస్తువులతో పాటు ఒక బియ్యం ప్యాకెట్ ఇవ్వడమైనది. ఈ సందర్భంగా నిర్మలమురళీ మాట్లాడుతూ.. అవసరంలోనూ ఆపదలోన ఉన్న పేదలకు సహాయం చేయాలని కోరారు. ట్రస్ట్ సభ్యుల సహకారంతో పేదల కోసం బాధ్యతగా సేవా కార్యక్రమాలు చేస్తూ చేయిస్తూ వస్తున్నామన్నారు. వీలున్న ప్రతి ఒక్కరూ పేదలకు ఏదో ఒక రూపంలో సాయం చేయాలన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కులవృత్తులను ఆదరిస్తున్న కూటమి ప్రభుత్వం

**– రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు**



జూన్ 23:( అనంత సూర్య) : కూటమి ప్రభుత్వం కులవృత్తులను ఆదరిస్తున్నదని ఏపీ పద్మశాలి సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక తాడిగడప ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన సహకార ఆర్థిక సంస్థ కార్యాలయంలో జి.ఎం.భీమ శంకర్ రావు అధ్యక్షతన రివర్స్ కమ్యూనిటీ వారికి ప్రభుత్వం ఆదరణ 3.0 పథకం ద్వారా అందించుఎ పరికరములపై అధునాతన పనిముట్లను అందించి నాణ్యమైన వస్త్ర తయారీ రంగంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక పురోగతిని,నేతన్నలు సాధించుట కొరకు కృషి చేయడం కోసం నిర్వహించిన సమావేశంలో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిప్పల మార్కండేయ, పోలా లక్ష్మీనారాయణ, బీసీ కార్పొరేషన్ సిబ్బంది వెంకటేష్, రాష్ట్రం నలుమూలలనుండి చేనేత కార్మిక సంఘాల నాయకులు హాజరు కావడం జరిగింది.


## నార్పల మండలంలో తెలుగుదేశం పార్టీ విజయోత్సవ సభను జరుపుకున్న తెలుగుదేశం నాయకులు



నార్పల మండలం, జూన్ 23:( అనంత సూర్య ) : నార్పల మండలంలో తెలుగుదేశం పార్టీ విజయోత్సవ సభను చాలా ఘనంగా జరుపుకున్నారు. ఈ సభకు నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి మరియు పార్లమెంట్ సభ్యులు అంబటి లక్ష్మీనారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరితో పాటు జిల్లా అధ్యక్షుడు పుల్ల నాగరాజు, ఏడిసిసి చైర్మన్ కేశవరెడ్డి, సీడ్ కార్పొరేషన్ చైర్ పర్సన్ సుబ్బారెడ్డి,
ఆలం నరసానాయుడు, ఆలం వెంకట నరసానాయుడు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులకు ప్రభుత్వం ప్రకటించిన సబ్సిడీ పథకాలపై ప్రత్యేక స్టాళ్లు ఏర్పాటుచేశారు. పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ స్టాళ్లను పరిశీలించారు. ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ విజయోత్సవ సభను విజయవంతం చేశారు..

## లెగసి వేస్ట్ డిస్పోజల్ నిర్దేశిత సమయంలోపు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



అనంతపురం, జూన్ 23 :( అనంత సూర్య) : జిల్లాలోని కార్పొరేషన్, మున్సిపాలిటీల పరిధిలో లెగసి వేస్ట్ డిస్పోజల్ నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో లెగసి వేస్ట్ మేనేజ్మెంట్ పై పబ్లిక్ హెల్త్ శాఖ అధికారులు, ఏజెన్సీలతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో లెగసి వేస్ట్ మేనేజ్మెంట్ పేజ్–1 కింద 16.68 కోట్ల రూపాయలతో అనంతపురం కార్పొరేషన్, గుంతకల్లు, తాడిపత్రి, గుత్తి, కళ్యాణదుర్గం, రాయదుర్గం మున్సిపాలిటీల పరిధిలో తమిళనాడులోని ఈరోడ్ కు చెందిన మెస్సర్స్ జిగ్మా గ్లోబల్ ఎన్విరాన్ సొల్యూషన్స్ ఏజెన్సీ వారు పనులను చేపట్టడం జరగగా, వేగవంతంగా లెగసీ వేస్ట్ మేనేజ్మెంట్ చేపట్టాలన్నారు. అనంతపురం కార్పొరేషన్ పరిధిలో 1,68,285 మెట్రిక్ టన్నుల లెగసి వేస్ట్ తొలగించాల్సి ఉండగా, నేటి వరకు 153737 మెట్రిక్ టన్నుల లెగసి వేస్ట్ పరిమాణం పరిష్కరించబడగా, అందులో తొలగించిన మొత్తం పరిమాణం 84,883 మెట్రిక్ టన్నులు ఉండగా, ఇంకా తొలగించాల్సిన బ్యాలెన్స్ 68,854 మెట్రిక్ టన్నులు ఉందని, పనులను వేగవంతంగా చేపట్టాలన్నారు. గుంతకల్లు మున్సిపాలిటీలో 20,000 మెట్రిక్ టన్నుల లెగసి వేస్ట్ తొలగించాల్సి ఉండగా, తొలగించిన మొత్తం పరిమాణం 11,485 మెట్రిక్ టన్నులు ఉండగా, ఇంకా తొలగించాల్సిన బ్యాలెన్స్ 8,515 మెట్రిక్ టన్నులు ఉందని, ఆగస్టు 15వ తేదీ నాటికి మొత్తం డిస్పోజల్ పూర్తి కావాలన్నారు. తాడిపత్రి మున్సిపాలిటీలో 22,735 మెట్రిక్ టన్నుల లెగసి వేస్ట్ తొలగించాల్సి ఉండగా, వెంటనే పనులు ప్రారంభించాలన్నారు. గుత్తి మున్సిపాలిటీలో 4,563 మెట్రిక్ టన్నుల లెగసి వేస్ట్ తొలగించాల్సి ఉండగా, తొలగించిన మొత్తం పరిమాణం 795 మెట్రిక్ టన్నులు ఉండగా, ఇంకా తొలగించాల్సిన బ్యాలెన్స్ 3,768 మెట్రిక్ టన్నులు ఉందని, జూలై నాటికి మొత్తం డిస్పోజల్ పూర్తి కావాలన్నారు. రాయదుర్గం మున్సిపాలిటీలో 6,919 మెట్రిక్ టన్నుల లెగసి వేస్ట్ తొలగించాల్సి ఉండగా, తొలగించిన మొత్తం పరిమాణం 5,883 మెట్రిక్ టన్నులు ఉండగా, పనులు పూర్తి కావడం జరగగా, కళ్యాణదుర్గం మున్సిపాలిటీలో పనులను ప్రారంభించాల్సి ఉందన్నారు.
లెగసి వేస్ట్ మేనేజ్మెంట్ పేజ్–2 కింద అనంతపురం కార్పొరేషన్ పరిధిలో 16.54 కోట్ల రూపాయలతో వీ/o థారుని అసోసియేట్స్ ఏజెన్సీ వారు పనులు చేపట్టగా, మొత్తం 2,10,196.00 మెట్రిక్ టన్నుల లెగసి వేస్ట్ తొలగించాల్సి ఉండగా, నేటి వరకు 41,296.00 మెట్రిక్ టన్నుల లెగసి వేస్ట్ పరిమాణం పరిష్కరించబడగా, అందులో తొలగించిన మొత్తం పరిమాణం 1,597.00 మెట్రిక్ టన్నులు ఉండగా, ఇంకా తొలగించాల్సిన బ్యాలెన్స్ 39,699.00 మెట్రిక్ టన్నులు ఉందని, పనులను వేగవంతంగా చేపట్టాలని, వచ్చే అక్టోబర్ నాటికి మొత్తం పనులను పూర్తి చేయాలన్నారు. తమిళనాడులోని ఈరోడ్ కు చెందిన మెస్సర్స్ జిగ్మా గ్లోబల్ ఎన్విరాన్ సొల్యూషన్స్ వారు 8.01 కోట్ల రూపాయలతో రాయదుర్గం మున్సిపాలిటీలో మొత్తం 1,01,957.00 మెట్రిక్ టన్నుల లెగసి వేస్ట్ తొలగించాల్సి ఉండగా, నేటి వరకు 76,696.00 మెట్రిక్ టన్నుల లెగసి వేస్ట్ పరిమాణం పరిష్కరించబడగా, అందులో తొలగించిన మొత్తం పరిమాణం 5,566.00 మెట్రిక్ టన్నులు ఉండగా, ఇంకా తొలగించాల్సిన బ్యాలెన్స్ 71,130.00 మెట్రిక్ టన్నులు ఉందని, రెండు నెలల్లో పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. మెస్సర్స్ జిగ్మా గ్లోబల్ ఎన్విరాన్ సొల్యూషన్స్ వారు 4.82 కోట్ల రూపాయలతో గుంతకల్లు మున్సిపాలిటీలో మొత్తం 61,269.00 మెట్రిక్ టన్నుల లెగసి వేస్ట్ తొలగించాల్సి ఉండగా, నేటి వరకు 9,353.00 మెట్రిక్ టన్నుల లెగసి వేస్ట్ పరిమాణం పరిష్కరించబడగా, పనులు పురోగతిలో ఉండగా, రెండు నెలల్లోగా పనులను పూర్తి చేయాలన్నారు. లెగసి వేస్ట్ పనులు చేపట్టడంలో ఎట్టి పరిస్థితుల్లోనూ ఎటువంటి ఇబ్బందులు రావడానికి వీలులేదని, తమ నుంచి కావాల్సిన సహకారం అందిస్తామని, ఏజెన్సీలవారు ఈ సమస్య ఉన్న పబ్లిక్ హెల్త్ ఈఈతో మాట్లాడాలన్నారు. లెగసి వేస్ట్ డిస్పోజల్ అయితేనే పేమెంట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందులో నెలకొన్న ఆపరేషన్ సమస్యలు పరిష్కారం కావాలని, ఏ కంపెనీ కూడా ఇంకొక కంపెనీని ఇబ్బంది పెట్టడానికి వీలులేదన్నారు. ఏజెన్సీ వారు పనిచేయకపోతే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపల్ కమిషనర్లతో సమన్వయం చేసుకొని పనులను టైం లైన్ ప్రకారం వేగవంతంగా చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పబ్లిక్ హెల్త్ ఈఈ సూర్యనారాయణ, డిఈ జ్యోతి, వర్చువల్ విధానంలో ఏజెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## 2029లో.. కూటమిని కూకటివేళ్లతో

# పెకలిస్తాం



వైసీపీ బీసీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్

*అనంతపురం, జూన్ 23*
*అనంత సూర్య :*

- వైఎస్ జగన్‌ను సీఎం చేసుకుంటాం
- పవన్ కళ్యాణ్.. తన హోదా మరిచి మాట్లాడుతున్నాడు
- ఆయనది పూటకో మాట.. రోజుకో సిద్ధాంతం
- సొంతంగా పోటీ చేసే దమ్ము పవన్‌కళ్యాణ్‌కు లేదు
- ప్రజా సమస్యలు గాలికొదిలి.. ప్రతిపక్ష నేత జగన్‌ను విమర్శించడమే పనిగా పెట్టుకున్నారు

రాబోయే 2029లో కూటమిని కూకటివేళ్లతో పెకలిస్తామని, తమ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకుంటామని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్ పేర్కొన్నారు. డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ పూటకో మాట.. రోజుకో సిద్ధాంతం కొనసాగిస్తునారని, రాష్ట్ర ప్రజల సమస్యలను గాలికి వదిలేశారని విమర్శించారు. మంగళవారం జిల్లా వైసీపీ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో రమేష్ గౌడ్ మాట్లాడారు. రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీ వైసీపీతోపాటు ప్రజలు, జనసేన నాయకులు కూడా పవన్ కళ్యాణ్ గురించి మరచిపోయారన్నారు. రాష్ట్ర ప్రజలను గాలికి వదిలేసి పవన్ కళ్యాణ్ ఎక్కడ తిరుగుతున్నాడో.. ఏమి చేస్తున్నాడో కూడా అర్థం కాలేదన్నారు. గత మూడు రోజుల క్రితం సినిమా షూటింగ్‌కు వచ్చినట్లు కాకినాడకు వచ్చాడు.. కనీసం జనసేన పార్టీ నాయకులకు కూడా ఆయన వచ్చింది తెలియదన్నారు. వచ్చాడు.. ప్రెస్‌మీట్‌లో కెమోరాలను చూసి సినిమా షూటింగ్ కెమోరాలు అనుకొని తాటతీస్తాం.. తోలుతీస్తాం.. అరచేతుల్లో రేఖలు లేకుండా చేస్తాం.. వైసీపీ గూండాల్లారా.. రౌడీల్లారా.. అంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం, ఇదే కాకినాడలో జనసేనకి చెందిన ఎమ్మెల్యే పంతం నానాజీ గతంలో వైసీపీ నాయకులు ఇంట్లో ఫంక్షన్ జరుగుతుంటే.. ఇలాగే రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే ఆయనకు బట్టలు విప్పి కొట్టారన్నారు. ఇంత జరిగినా మళ్లీ వైసీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉంటూ.. సభ్యసమాజం తలదించుకునేలా రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతున్నారు. 15 సంవత్సరాలుగా నువ్వు పార్టీ పెట్టి 5 జెండాలు మార్చి 10 సిద్ధాంతాలను మార్చుకొని, పక్క పార్టీ సంబంధించిన నాయకులు త్యాగం చేస్తే కానీ గెలవలేని నువ్వు.. నీకే అంత ఉంటే.. ఈ రాష్ట్రంలో చేయని తప్పుకి అక్రమంగా, అన్యాయంగా, 16 నెలలు జైలు శిక్ష అనుభవించి, పార్టీ పెట్టినప్పటి నుండి ఈ రోజు వరకు కూడా మీరు ఎన్ని కుట్రలు చేసినా.. ఎన్ని కుతంత్రాలు చేసినా.. రౌడీ, లక్ష కోట్లు దోపిడీ అన్నా.. తన గుండెల్లో అగ్ని జ్వాలగా రగిలిపోతున్నా.. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం జగన్‌మోహన్‌రెడ్డి చిరునవ్వుతో ప్రజల కోసం నిలబడ్డ దమ్మున్న నాయకుడు అని తెలియజేశారు. అలాంటి నాయకుని బాటలో నడిచే మాకెంత పౌరుషం ఉండాలి.. మేమెంత రెచ్చిపోవాలో మీరు తేల్చుకోండి అని తెలియజేశారు. తప్పుడు వాగ్దాదాలు, తప్పుడు కేసులు పెడితే మేము బెదిరిపోతామా.. మీరు భయపెడితే మేము భయపడిపోవాలా.. అంటూ పవన్ కళ్యాణ్‌ను హెచ్చరించారు. ఈ రాష్ట్రంలో పవన్‌కళ్యాణ్ రోజుకో మాట మాట్లాడుతున్నారని, ఒకరోజు కులం కావాలి అంటారు.. సనాతనే ధర్మం అంటారు.. చెగువేరా అంటారు.. రోజుకు ఒక మాట.. పూటకు ఒక సిద్ధాంతం అనే విధంగా ఉన్నారన్నారు. ఈ రెండేళ్లలో మీరు చేసిన పనులకు మీ పార్టీ నాయకులు, కార్యకర్తలే మిమ్మల్ని ఛీదరించుకుంటున్నారన్నారు. కృష్ణలంక పోలీసు స్టేషన్ పరిధిలో ఓ తల్లి పడుతున్న ఆవేదన కూడా పట్టకుండా నాయకులు ఉన్నారన్నారు. ఆ తల్లి తన కొడుకు శవాన్ని ఇవ్వండి.. చంపేసింటే కనీసం బూడిద అయినా ఇవ్వండి అంటూ.. ఆ తల్లి పడుతున్న వేదన మీకు కనపడలేదా ! అని ప్రశ్నించారు. ఎమ్మార్పీఎస్ నాయకుడి కుమారుడు పోలీసులు పెడుతున్న చిత్రహింసలు తట్టుకోలేక చనిపోతే మేలు అంటూ ఆత్మహత్య చేసుకున్నాడని, ఈ రాష్ట్రంలో 80శాతం పోలీసు స్టేషన్‌లు ఇలాగే ఉన్నాయని తెలియజేశారు. ఇలాంటి పరిస్థితుల్లో మీరు సీఎంగా, డిప్యూటీ సీఎంలుగా ఉంటే ఎంత.. పోతే ఎంత ? అని ఎద్దేవా చేశారు. పవన్‌కళ్యాణ్‌ను అడిగితే.. నాకు సంబంధించినది కాదు.. నా పరిధికాదు.. నాకు దాని గురించి తెలియదు అంటూ.. జగన్‌మోహన్‌రెడ్డిని మాత్రం తిట్టేందుకు అనుభవం ఉందా.. అని ప్రశ్నించారు. అనుభనం లేనప్పుడు ఎందుకు ఇంత దిగుజారుడు రాజకీయాలు చేస్తున్నావు పవన్.. రాష్ట్రంలో అనేక సమస్యలు తలెత్తుతున్నాయి.. వాటిపై మాట్లాడకుండా ఎప్పుడూ చంద్రబాబు, లోకేష్‌లను పొగిడేందుకు మాత్రమే నీవు పని చేస్తున్నావని అర్థం అవుతుందన్నారు.

అయినా సొంతంగా పోటీ చేసే దమ్ము, ధైర్యం పవన్ కళ్యాణ్‌కు లేవన్నారు. బాధ్యతాయుతంగా పదవుల్లో ఉన్నారు కాబట్టి.. ఇప్పటికైనా హామీల అమలు, ప్రజల సమస్యలపై దృష్టి సారించాలని తెలియజేశారు. వచ్చే ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేసి వైయస్ జగన్‌మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకుందామని తెలియజేశారు.

## ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి పిలుపు!



ఉరవకొండ, జూన్ 23:( అనంత సూర్య) : కూటమి ప్రభుత్వం వైఫల్యాలను,టిడిపి అరాచకాలు,అవినీతి,పోలీసు పక్షపాత వైఖరిని వైసిపి క్యాడర్,ప్రజల్లోకి బలంగా తీసుకుపోవాలని వై విశ్వేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. గత వైసిపి ప్రభుత్వ పాలనకు,నేటి కూటమి ప్రభుత్వ పాలనుకు గల వ్యత్యాసాలను ప్రజలు గమనిస్తున్నారని ఈ రోజు ఉరవకొండ నియోజకవర్గం ఇన్చార్జ్ వై విశ్వేశ్వర్ రెడ్డి స్వగృహంలో జరిగిన నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశంలో పిలుపునివ్వడం జరిగింది. అలాగే నియోజకవర్గంలో వైసిపి కార్యకర్తలపై జరుగుతున్న దాడులు ఆందోళనకరంగా ఉన్నాయని వీటిపై పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించుకుండా పోతే గ్రామ కక్షలు పోషించిన వారవుతారని,వైసీపీ అధికారంలోకి వస్తే తెలుగుదేశం పార్టీ పరిస్థితి ఏ విధంగా ఉంటుందో ఆ పార్టీ ఆలోచించుకోవాలి అన్నారు. ఈ సందర్భంగా నేడు ఉరవకొండ నియోజకవర్గంలో ఎన్నికల కమిషన్ నిర్వహిస్తున్న ఓటర్ సమగ్ర పరిశీలన(సర్)కార్యక్రమంలో వైసీపీ క్యాడర్ ఎక్కడికక్కడ అప్రమత్తమై ఒక్క ఓటు కూడా తొలగిపోకుండా చూడాలని,దానికి బిఎల్ఓ లకు సహకారిగా ఉంటూ మన బిఎల్ఎ లు పనిచేయాలని,పార్టీ గెలుపు కోసం ఐదు సంవత్స–రములు ఎంత కష్టపడతామో తమ ఓటును పోగొట్టుకోకుండా ఉండడం కూడా అంతే ముఖ్యమని తెలియజేయడం జరిగింది. సర్ కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ క్యాడర్, బిఎల్ఎ లకు వైసిపి ఉరవకొండ నియోజకవర్గం కాల్ సెంటర్ అహర్నిశలు అందుబాటులో ఉంటుందని తద్వారా ఏ స్థాయి సమస్యలు,ఆ స్థాయి అధికారుల దృష్టికి తీసుకుపోవాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సంబంధించి క్లస్టర్,బూతు వారీగా బాధ్యులందరూ ఎక్కడి కక్కడ ఏ రోజు కా రోజు ప్రోగ్రెస్ ని,కాల్ సెంటర్ కు తెలియజేయాలని, ముఖ్యంగా 2002–2025 మ్యాపింగ్ కాని ఓటర్లు, చనిపోయిన వారు,వలస పోయినవారు,డబల్ ఎంట్రీలు,కొత్తగా పెళ్లయిన వారి విషయాలలో జాగ్రత్తగా ఉండాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం ఉరవకొండ మండల ఇన్చార్జి మూలగిరిపల్లి ఓబన్న అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి యువజన విభాగం రాష్ట్ర నాయకులు ప్రణయ్ కుమార్ రెడ్డి,రాయలసీమ అధికార ప్రతినిధి కెవి రమణ,జిల్లా అధికార ప్రతినిధి సిపి వీరన్న కూడేరు ఎంపీపీ నారాయణరెడ్డి,విడపనకల్లు ఎంపీపీ భీమిరెడ్డి,అన్ని మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## జూన్ 26 -- అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం నిరోధక దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ



అనంతపురం, జూన్ 23:( అనంత సూర్య) : అనంతపురం జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, అనంతపురం పట్టణంలోని శ్రీ కృష్ణదేవరాయ మున్సిపల్ హై స్కూల్లో , అనంతపురం 2 టౌన్ ఇన్స్పెక్టర్ పుల్లయ్య , ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకటేష్ నాయక్ , ఈగల్ సెల్ అనంతపురం ఒబఎ–అఅంజూవఫశీతీ హనుమంతు,చీవీదీూ ఏ .డి శ్రీమతి అర్చనా మరియు జిజిహెచ్ డీ–అడిక్షన్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
సుమారు 350 మంది విద్యార్థులకు డ్రగ్స్ దుష్పరిణామాలపై అవగాహన కల్పించి, సురక్ష వాహనం ద్వారా అవగాహన వీడియోలు ప్రదర్శించారు. నషా ముక్త్ భారత్ అభియాన్ (చీవీదీూ) వాకథాన్ నిర్వహించి ప్రజల్లో చైతన్యం కల్పించారు.
అలాగే ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ -- 1972 గురించి అవగాహన కల్పించి, చీవీదీూ ప్రతిజ్ఞ చేయించారు. డ్రగ్–ఫ్రీ అనంతపురం -- డ్రగ్–ఫ్రీ ఇండియా లక్ష్యంతో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.

Editor, Published and Owned by C Hari Krishna, Published from D.no 1-3-780, Rajaka Nagar, Anantapur - 515001, Printed from NALIVELI EXPRESS PRINTERS Hno. 1-1A9T-10, Main Road, Pattikonda, Kurnool 518380, EDITOR : C HARI KRISHNA" Mobile number: 9182495405